

# ఆశ్రయం

సాయంత్రం అయిదున్నరవుతూంది. మా జీపు ఎర్రమట్టిని త్రేకొంటూ జోరుగా పరుగెత్తుతూంది. వాతావరణం చల్లగా ఉన్నది.

ఆకాశాన్ని అంతటినీ నల్లటి మేఘాలు దట్టంగా కమ్ముతున్నాయి. చల్లటి గాలి వీస్తూంది. మా జీపు వేగం అందుకున్నది.

సుడిగాలి ప్రారంభమైంది. రోడ్డుమీద దుమ్ము చక్రాల్లా లేస్తూంది. ఎక్కడో ఫెళఫెళమని ఉరుము ఉరిమింది భయంకరంగా.

"వర్షం వచ్చేలా ఉంది" అన్నాను ఏక్సిలరేటర్ బలంగా తొక్కుతూ.

విమానంలా పోతూంది జీపు.

"ఇంకా ఎంత దూరం?" అడిగాడు రంగనాయకులు.

"వంద మైళ్లకు పైగా ఉంటుంది మన ప్రయాణం." భీమారావు రంగనాయకుల భుజంమీద చెయ్యి వేస్తూ అన్నాడు.

రంగనాయకులు సిగరెట్టు వెలిగించి భీమారావు కందించాడు.

గాలి విసురు అధికమైంది. చినుకులు పడసాగాయి. చీకట్లు కమ్ముకువస్తున్నాయి.

"స్పీడెక్కించు, జగన్నాథం" అన్నాడు భీమారావు. గేరు మార్చి టర్నింగులోకి తిప్పాను.

వర్షం జోరు అధికమైంది. చెట్లు గాలి ధాటికి అసహాయస్థితిలో ఊగిపోతున్నాయి. మా కళ్లముందు పెద్ద మెరుపు మెరిసింది. వెంటనే గుండె లవిసేటట్టు భయంకరంగా గర్జించింది ఉరుము.

చేతిగడియారం చూసుకొన్నాను. ఆరు గంటలమీద కొన్ని చిల్లర నిమిషాలు. వాతావరణంలో అమితంగా మార్పు వచ్చేసింది.

ఆకాశంనుండి కుండలతో పట్టి పోస్తున్నట్లుగా ఉంది వర్షం. విపరీతంగా వీస్తున్న గాలి చల్లగా ఉంది. పిల్లకుండేల్ని తోడేలు తరిమినట్టు వెలుగును పూర్తిగా ఆక్రమిస్తూంది చీకటి.

మట్టిని కోసుకొంటూ నీళ్లలో పరుగెత్తుతూంది జీపు.

వర్షం జోరు చూస్తూంటే మా ప్రయాణం సాగనిచ్చేట్టు లేదు.

"మనం క్షేమంగా చేరతామంటావా?" భయంగా అడిగాడు భీమారావు.

"నిక్షేపంగా" అన్నాను పైమాటగా. అయితే ఈ వాతావరణం నాకూ భయంగానే ఉంది. చలికి వణుకు పుడుతున్నా స్టీరింగు జాగ్రత్తగా పట్టుకొన్నాను. రోడ్డంతా జలమయమైపోయింది. ఇటూ అటూ ఉన్న చెట్లని ఆధారంగా ఉంచుకుని జీపు మెల్లిగా డ్రైవ్ చేస్తున్నాను.

మెరుపులు ఉధృతంగా కత్తుల్లా మెరుస్తున్నాయి. జీపు టాపు లేచిపోతుందా అనేటట్టుంది గాలి విసురు.

జీపు ముందుకి వెళ్లడం కష్టం. దారి తెలీడం లేదు.

"ఇక ముందుకి వెళ్లకు. ఆపేయ్" అన్నాడు భీమారావు నన్ను కనిపెట్టి.

జీపు ఆపేస్తూ హెడ్‌లైట్స్ రోడ్డుమీదికి ఫోకస్ చేశాను. వర్షపుధారల్లో ఓ ఆకారం ముందుకి వస్తూ కనబడింది.

దిగజారుతూన్న ధైర్యం పుంజుకొన్నది.

నల్లగా ఉన్న ఓ చెట్టుపక్కనుంచి ఆ ఆకారం నీళ్లలో నడుస్తూంది. ముసలిమనిషి. దగ్గిరగా వచ్చాడు. అతని ఒంటిమీద చిన్న గూడకట్టు తప్పించి మరేం లేదు. ఒక చేతిలో కొడవలి ఉన్నది. మరో చేతిలో ఒక కర్ర ఉంది. ఆ ఆయుధ విశేషాలను చూడగానే నేను నిలువెల్లా వణికిపోయిన మాట నిజం.

"తాతా!" పిలిచాడు రంగనాయకులు.

తాత ఆశ్చర్యంతో చూస్తూ "వర్షంతో చిక్కడ్డట్టున్నారు. ఆడ చూడండి, బాబులా! పదడుగు లేస్తేరో ఓ బంగళా ఉంది. బంగళాలో రాజమ్మతల్లి మీ కింత చోటివ్వక పోదు. వెళ్లండి" అని చెప్పి తాత వెళ్లిపోయాడు.

"రాజమ్మతల్లి! ఎవరా రాజమ్మ?"

ఆమె ఎవరైనా ఆ బంగళాకి వెళ్లక తప్పదు. మెల్లిగా జీపు స్టార్ట్ చేశాను. సరిగా వంద గజాలు పోయేసరికి తాత చెప్పిన మాట నిజమనిపించింది. ఇల్లనుకున్నా, బంగళా అనుకున్నా ఆ చుట్టుపక్కల అదొక్కటే మా కింత చోటిచ్చి ఆదరించే అదృష్ట మందిరం.

రెయిన్‌కోట్లు తొడుక్కుని దిగాం.

ఆ ఇంటికి కాంపౌండ్ వాల్ లేదు. దానికి బదులుగా కొరడి వేసినట్టుగా సిమెంటు పట్టీలకు మెలికతీగ అల్లి ఉంది. టార్చీ సహాయంతో గేటు తీసుకుని లోపలకు వెళ్లాము.

తలుపు దగ్గిర నించుని భీమారావు పిలిచాడు.

"రాజమ్మగారూ!" వరండా ఆ పిలుపుతో ప్రతిధ్వనించింది. వరండాలోకి వర్షం పడుతూనే ఉంది. మెరుపు జిగేల్‌మని మెరిసింది.

"రాజమ్మగారూ!" రంగనాయకులు పిలిచాడు.

వాణిజ్య ప్రకటనలకు
లోక్ సత్తా
ఉత్తమ సాధనం

ఎలెక్ట్రిక్ అండ్ రేడియో
ఇంజనీరింగ్ కోర్సు
ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియో రిపెయిరింగ్, ఎస్సెంబ్లింగ్, ఎలెక్ట్రికల్ సూపర్వయిజరీ, వైరింగ్ వగైరా యొక్క పూర్తి గైడు. ( 800 చిత్రపటములు. ) రు. 12—50. వి. పి. పోస్టేజి రు. 2/—.
**Sulekha Book Depot (E)**
**Aligarh**

శ్రీమతి
[స్త్రీల మాస పత్రిక]
జా॥ ఎడిటర్ : డి. కృష్ణకుమారి.
ఏప్రిల్ సంచిక చదివారా ?
స్త్రీలకు ఆసక్తికరమైన కథలు, వ్యాసాలు, శీర్షికలు, కార్టూన్సు, జోక్సు వగైరాలతో. త్రివర్ణముఖ చిత్రం. ⅛ డెమ్మి 128 పేజీలు. వెల రు. 1—00.
ఏజెంట్లు లేనిచోట్ల ఏజెంట్లు కావాలి.
" శ్రీమతి, "
స్త్రీల మాసపత్రిక, విజయవాడ-2.

ఉచితం చీర
అన్ని స్టైలు సుందర వనితలు కోరుకొను సరికొత్త ఆకర్షణీయమైన డిజైన్లతో అందమైన రంగులతో మంచి ఫాషన్ల కొత్తరకం బెంగుళూరు ఆర్టుసిల్కు చీరెలు మా వద్ద మాత్రమే లభిస్తాయి.

ఒకటి వెల రు. 13/50 లు, రెండు రు 26/- లు, మూడు రు. 37/50 లు నాలుగు రు. 47/, రెండు చీరెలు కొన్నచో ఒక బ్లౌజు ముక్క ఉచితం ఐదు చీరలు రు. 60/50 ఐదు చీరలతో ఒక చీర ఉచితం వి. పి. పోస్టు ద్వారా సరాసరి ఇంటికి తెప్పించుకొనండి.
KOHINOOR SAREE AGENCY
(A) KALYAN PURA, DELHI-6

కాటుకలా చీకటి భయంగా ఉన్నది. ఆ ఇల్లుకూడా చాలా పాతది. జుయ్యిమని గబ్బిలాలు నా తలమీదుగా ఎగిరింది. గభాల్న పక్కకు తప్పుకున్నాను. "ఎవరూ లేరల్లే ఉంది" అన్నాను.

"తాళం వేసి లేదు మరి" అంటూ రంగనాయకులు తలుపుమీద చెయ్యి వేశాడు.

ముగ్గురం ఉలిక్కిపడ్డాము.

తలుపులు వాటంతటవే తెరుచుకొన్నాయి.

రెండడుగులు వెనక్కి వేశాం. భీమారావు ఒదురుతున్న గుండెతో లోపలికి టార్చి వేశాడు.

విశాలమైన హాలు, పెద్ద టేబిలు, దాని చుట్టూ కుర్చీలు వేసి ఉన్నాయి. అయితే అక్కడ ఎవరూ లేరు.

భీమారావు ధైర్యంచేసి గట్టిగా పిలిచాడు.

ఉరుము ఫెళఫెళమని ఉరిమింది.

మెల్లిగా లోపలికి ప్రవేశించాము.

"లోపల ఎవరూ?" పిలిచాను.

ఒకరి మొహా లొకరం చూసుకొన్నాం. అడుగుల్లో అడుగు వేసుకొంటూ పక్కగదిలోకి వెళ్ళాము.

ఓ పక్కగా మంచం ఉంది. దానిమీద పరుపూ, దిళ్ళూను. మరి రెండు గదులూ అలాగే ఉన్నాయి. నాలుగో గదిలో అద్దం, చిన్న బల్ల, బీరువా. తాళం దానికే ఉంది. బీరువా తెరిచి టార్చి లైటు వేశాడు రంగనాయకులు.

కళ్ళు జిగేల్ మన్నాయి. అందమైన నగలు, చీరలు, ఇంకా ఏమేమో ఉన్నాయి దానిలో. గభాల్న తలుపు మూసేశాడు భీమారావు.

నా కళ్ళు చిన్న టేబిల్ మీద ఉన్న కొవ్వొత్తిమీద పడ్డాయి. అగ్గిపెట్టె తీసి దాన్ని వెలిగించాను.

గాలి, మెరుపులు, ఉరుములతో బయట ఏదో భయంకరమైన యుద్ధం జరుగుతున్నట్టుగా ఉంది.

హాల్లోకి వచ్చి కుర్చీల్లో కూర్చున్నాం. కొన్ని క్షణాలు మౌనంగా గడిచిపోయాయి.

ఎవరో దగ్గుతున్నట్టు మేమంతా విన్నాం.

భీమారావు గుండె అదిరిపోయినట్టు లేచి నిలుచున్నాడు.

ఈసారి సన్నని మూలుగు వినిపించింది.

"ముసలాడు చెప్పిన రాజమ్మేదిరా, జగన్నాథం?" అంటున్నాడు భీమారావు వణికిపోతూ.

"అసలీ రాజమ్మ ఎవరు? రాజమ్మంటూ ఉండి ఉంటే ఇంత వర్షంలో ఇల్లు విడిచి ఎక్కడికెళ్ళినట్టు?" భీమారావు ప్రశ్నని మరిచి ఆలోచిస్తూ ఉండిపోయాను.

"నన్ను చంపేస్తున్నార్రా వెధవలు! ఒక్కడు మాట్లాడి చావరేంరా? మాటాడండ్రా బాబూ! మీ ఇష్టం వచ్చింది మాట్లాడి నన్ను బతికించండి, ఎరక్క మీతో వచ్చాను. వచ్చినందుకు గడ్డి తినిపిస్తున్నార్రా నాకు. ఒరేయ్! రంగా. .. ఈ రాజమ్మ అసలు మనిషేనా? మాటాడరా. .. మాటాడు..." భీమారావు వణికిపోతూనే ఉన్నాడు.

రంగనాయకులు మాట్లాడలేదు. నా వంక పిచ్చిగా చూశాడంతే! ఎడంవేపుగా ఉన్న మరో గది మేమిప్పటి వరకు చూళ్ళేదు. అందులోనుండి వినవస్తూంది ఈ సన్నని మూలుగుతో భయంకరమైన దగ్గు.

నేనూ, రంగనాయకులూ ఒకరివంక ఒకరం ధైర్యంగా చూసుకొని తలుపు తోశాం.

రంగనాయకులు టార్చి వెలిగించాడు. ఆ గదిలో మంచ మొకటి ఉంది. ఆ మంచంమీద. . .

రంగనాయకులు ఆ టార్చి అలాగే ఉంచి, కళ్ళు మూసుకొన్నాడు. నా చేతిని మాత్రం గట్టిగా నొక్కుతూ నించున్నాడు.

ఆ మంచంమీద ఒక అస్థిపంజరంలాటి ఆకారం మెల్లిగా కదులుతూంది.

నమ్మల్ని భీమారావూ చేరుకున్నాడు. మేంముగ్గురం మంచం దగ్గిరికి నడిచాం.

బక్కచిక్కిన ముసలిమనిషి ఆ మంచం మీద ఉన్నాడు. కళ్ళల్లో ఉంది ఊపిరి. బాగా పెరిగిపోయిన గడ్డం. దుబ్బు తల. చాలా అసహ్యంగా ఉన్నాడు. మంచాన్నంటి పెట్టుకొని దీనంగా పడి ఉన్నాడు. చలికి వణుకుతున్నాడు.

పక్కనే కంబళీ ఉంది. అంతగా చలి వేస్తూంటే కప్పుకు ఏడవాలని తెలీదులా ఉంది ముసలి పీనుక్కి. అంతలోనే అతని పరిస్థితిని గమనించి అమితంగా జాలి పడ్డాను.

అతను పక్షవాతపు రోగి.

రంగనాయకులు అతనికి రగ్గు కప్పాడు. భీమారావు తలకింద ఉన్న తలగడ సర్దాడు. నేను గదిలో కొవ్వొత్తి వెలిగించాను.

ముగ్గురం సిగరట్లు వెలిగించాం. చలిలో సిగరెట్లు కాలుస్తూంటే వెచ్చగా, హాయిగా ఉన్నది.

"ఇక్కడీ దిక్కుమాలిన కొంపలో కాలక్షేపం చేయవలసిన అవసరం ముందే తెలిస్తే కూడా ఔషధం తెచ్చుకునే వాళ్ళం. మజాగా ఉండేది. బోర్‌గా ఉందిరా, అబ్బాయిలూ! అఫ్‌కోర్స్ భయంగానూ ఉందనుకోండి. అవున్నా, మీ ఇద్దర్లోను ఒక్కడూ మాటాడి చావరేం?" అంటున్నాడు భీమారావు.

"నీకు దయ్యాలంటే నమ్మక ముందా, జగన్నాథం" అడిగాడు రంగనాయకులు.

"అఫ్ కోర్స్!" అన్నాను.

"నాలిక తెగ్గోస్తా, వెధవా! మళ్ళా ఆ పేరెత్తకు" అన్నాడు భీమారావు.

"ఇది మనుషులుండే ఇల్లు కాదు" అన్నాడు రంగనాయకులు.

"అయితే ఏమిటంటావురా, రంగా! చంపేస్తా. నన్ను కంగారుపెట్టకు." భీమారావు నా పక్కకి జరిగాడు.

అంత వర్షంలోను, చలిలోను భీమారావు నుదుట చెమటబిందువుల్ని నేను గమనించాను.

"రాజమ్మ మనిషి కాదు" అన్నాడు రంగనాయకులు.

"నేను మనిషినే!"

ముగ్గురం ఉలిక్కిపడ్డాం. మెరుపు మెరిసింది. కళ్ళు జిగేల్‌మన్నాయి.

గుమ్మంవేపు చూశాము. అంతే!

గుమ్మంలో ఓ దేవత నించునుంది. ఆ దేవత వర్షంలో పూర్తిగా తడిసి ముద్దయిపోయింది. తలమీద నించి నీరు నుదుటిమీదుగా జారుతూంది చెక్కిళ్ళపైకి. తడిసిపోయిన చీరలోనించి, జాకెట్టులోనించి అందమైన ఆ బొమ్మ తాలూకు అపురూపమైన అంగసౌష్ఠవం కనబడుతూంది. ఎంతసేపయినా ఫరవాలేదు, అలా చూస్తూ కాలం గడిపెయ్యవచ్చు.

**వయస్సులో ఉన్న అందమైన స్త్రీ అందుబాటులో కనిపిస్తే పురుషుని మనసు 'అవసరాన్ని' శంకిస్తుంది ... ఆశిస్తుంది. ఆశ్రయం యిచ్చి, ఆదరించి, అన్నం పెట్టిన స్త్రీని అన్నపూర్ణలా భావించక 'ఆలి'గా భావించగలిగే ధైర్యం నిజానికి నైచ్యం.**

మోహంమీదికి పడుతున్న కురుల్ని అందంగా వెనక్కి తోసుకుంటూ అడిగింది:

"ఎవరు మీరు?"

"వర్షంలో దిక్కు తోచక ఇక్కడికి వచ్చాం. మేం ముగ్గురం స్నేహితులం." చెప్పాడు భీమారావు.

అందంగా, అందంలా, తియ్యగా నవ్వింది.

"రోడ్డుమీద ఓ ముసలాడు చెప్పాడు, రాజమ్మ మా కిక్కడ ఆశ్రయం ఇస్తుందని." రంగనాయకులు అన్నాడు.

ఆమె కోమలంగా, సుతారంగా నవ్వింది. బుగ్గలు నొక్కులు పడ్డాయి. మృదువైన అధరాలు అందంగా వంకర్లు తిరుగుతున్నాయి.

"నా పేరు రంగనాయకులు."

"భీమారావు."

"జగన్నాథం."

వరసగా పరిచయం చేసుకొన్నాము.

"నా పేరు రాజ్యలక్ష్మి. రాజమ్మనికూడా పిలుస్తుంటారు. కూర్చోండి" అని తీవిగా పలికి నడిచి వెళుతూంటే భీమారావు పిచ్చిగా అటు చూస్తూ ఉండిపోయాడు.

రాజమ్మకి ముప్ఫయి సంవత్సరాలుంటాయి. సృష్టిలో ఉన్న అందాన్నంతటినీ తనలో ఇముడ్చుకొని పుత్తడి బొమ్మలా ఉం దామె. ఏ రాజభవనంలోనో ఉండవలసిన మనిషి. ఈ అడివిలో ఒంటరిగా ఎందు కుంటూంది? మంచంమీద ఉన్న అస్థిపంజరంగా డెవడు?

పది నిమిషాలు గడిచి ఉంటాయి. రాజమ్మ తెల్లటి చీర, రవిక వేసుకొని టవలుతో జుత్తు తుడుచుకొంటూ వచ్చింది.

"ఈ రాత్రికి మీ అతిథులుగా ఉండదలిచాం" అన్నాను.

"తప్పకుండా" అన్నది భీమారావు వంక ఆదోలా చూస్తూ.

"ఇంతసేపు ఎక్కడికి వెళ్లారు?" రంగనాయకులు అడిగాడు.

"తోటలో ఉన్నాను. ఇంతలో వర్షం మొదలైంది."

"ఇంత చీకటిలో ఒక్కరే వచ్చేశారే?" అడిగాడు భీమారావు.

రాజమ్మ గలగలా నవ్వి ,అన్నది:

"కొంచెంసేపు ఓపిక పట్టండి. టీ తీసుకు వస్తాను."

మళ్లీ లోపలికి వెళ్లబోతూ తలుపు గడియ వేసింది.

వెళ్లబోతున్న రాజమ్మ పాదాలవేపు చూశాను. అప్పటికే ఆమె వెళ్లిపోయింది.

## చందు సోంబాబు

పావుగంట నిశ్శబ్దంగా గడిచింది.

రాజమ్మ టీ పోసిన గ్లాసు నా కందిస్తూ అంది:

"మీ రుత్త అనుమానపు మనిషిలా ఉన్నారే? నేను మనిషినే నండీ, బాబూ."

"నో నో, నేనేం అనుమానించడం లేదు" అన్నాను సిగ్గుపడిపోతూ.


రంగనాయకులూ, భీమారావూ టీ గ్లాసులు అందుకున్నారు.

పాల గ్లాసు తీసుకొని ముసలితను ఉన్న గదిలోకి వెళ్లింది.

నేనూ, భీమారావూ ఆసక్తిగా గుమ్మంపక్కకి వెళ్లాం.

రాజమ్మ అతన్ని మెల్లిగా లేవదీసి, అతని తలని తన హృదయానికి చేర్చుకొని, పాలగ్లాసును నోటి కందించి మెల్లిగా తాగిస్తూంది.

'అదృష్టవంతుడు. కాకపోతే ఆ దేవత చేత్తో పాలు తాగే జాతకం ఎవరి కుంది?' అనుకొన్నాను.



'నాన్నా, మినపరొట్టె చల్లారిపోతూంది — సావిట్లో శనిగాళ్ళు ఎప్పుడు పోతారో కనుక్కుని రమ్మంది అమ్మ!'

చిత్రం— సజ్జా కుమార్ (మద్రాసు—21)

మసక వెలుతురులో అతని కళ్లు మెరుస్తూండడం నేను గమనించకపోలేదు.

"రెస్ట్ తీసుకోండి. నేను మళ్లీ వస్తాను. మనకు అతిథులు వచ్చారు" అని రగ్గు కప్పి బయటికి వచ్చింది.

భీమారా వడిగాడు:

"ఆయన మీ నాన్నగారా?"

"కాదు" అన్నది.

"అంకులా?"

"ఊహుఁ!"

"బ్రదరా?"

"లేదు."

"మరి?"

"మా వారు."

రాజమ్మ అంటున్న దేమిటి? చావబోయే ముసలి పీనుగ, బొమికల బొమ్మ, ఒక అస్థిపంజరంగాడు ఈ అందానికి భర్త!

అనుమానంగా అడిగాను! "ఏమిటి మీ రంటున్నది?"

"చూశారా, మీ కెంత అనుమానమో? నిజమే చెప్పాను." ప్రశాంతంగా అన్నది. ఆ క్షణంలో నా మనస్సంతా ఆమెమీద సానుభూతితో నిండిపోయింది.

తలుపు తట్టిన చప్పుడైంది. రాజమ్మ తలుపు తీసింది.

భీమారావు నా చేతిని గట్టిగా పట్టుకొన్నాడు. రంగనాయకులు రెండడుగులు వెనక్కి వేశాడు.

గుర్రంలా పొడుగ్గా ఉన్న ఓ జంతువు లోపలికి వచ్చి బరువుగా ఒళ్లు విరుచుకొన్నది. దాని వెనకగా రాజమ్మ నించుని రాజసం ఉట్టిపడేలా అన్నది:

"ఇక్కడే నాతోబాటు బ్రతికే కుక్క. దీని పేరు టైగర్. నేనంటే ప్రాణం. నాకు కష్టం కలిగిందని పసిగడితే అప్పు డిది నిజంగా టైగరే అవుతుంది. పద, టైగర్, వాళ్లీ పూట మన అతిథులు" అని తట్టింది.

టైగర్‌తోపాటు రాజమ్మకూడా లోపలికి వెళ్లింది.

"రాజమ్మ చిత్రమైన మనిషి" అన్నాడు భీమారావు.

"దురదృష్టవంతురాలు." రంగనాయకులి మాట అది.

"ఏ ఆఫీసరు భార్యో కావలసిన రాజ్యలక్ష్మి ఓ ముసలి పీనుగకి అంకితం కావడం నాకూ నచ్చలేదు."

"ఈ అమ్మాయికి చొరవ ఉండాలేకాని గొప్ప జాతకురాలు కాగలదు." భీమారావు సిగరెట్టు వెలిగిస్తూ అన్నాడు.

"ఎలా?"

అందు కతను వెకిలిగానూ, వెంకిగానూ నవ్వాడు.

అతని బుర్రలో ఏదో విషపుపురుగు తొలుస్తూందని గమనించాను. హెచ్చరించాలనుకొన్నాను. కానీ, అతనికీ వయస్సు ఉన్నది. మంచీ, చెడూ ఆలోచించగల ఇంజనీరింగు మెదడూ ఉన్నది.

గంట తరవాత. . .

రాజమ్మ చపాతీలు చేసి పట్టుకువచ్చింది. అవి తిన్నతరవాత మాకు కొంత విశ్రాంతి కలిగింది. మా కోసం వేర్వేరు గదుల్లో పడకలు ఏర్పాటు చేసింది.

"గుడ్‌నైట్" చెప్పాం ముగ్గురం. రాజమ్మ నవ్వి భర్త గదిలోకి వెళ్లి కాసేపట్లో వేరే గదిలోకి వెళ్లిపోయింది.

మంచంమీద వాలి సిగరెట్టు వెలిగించాను. నా ఆలోచనలన్నీ రాజమ్మచుట్టూ తిరుగుతున్నాయి.

తాజావార్తలకు,
ప్రత్యేక శీర్షికలకు
ఆంధ్రప్రభ
చదవండి

ఏజంట్లు, కావలెను

100% టెరిలిన్ షర్టు ముక్కలు, పాంట్ ముక్కలు మరియు చీరెలకు కమిషనులేక రు. 225/- నుంచి రు. 495/- ల వరకు జీతం మీద ఏజంట్లు కావలెను. నిబంధనలకు, పూర్తి సైజు నిడివి ఉచిత శాంపిలుకు వ్రాయండి.

SHAKTI AGENCIES (WAP)
Qutab Road, Delhi-6

చలనచిత్ర రంగంలో
పేరెన్నికగన్న పత్రిక
స్క్రీన్

ఉచితం ఉచితం ఉచితం



కాశ్మీరు, బెంగుళూరు ఆర్టు సిల్కు చీరెలు వనితల సౌందర్యాన్ని అతిశయింపజేయును. మనోహరమైన కొత్త రంగులలో డిజైన్లలో తాజా స్టాకులు ఇప్పుడే వచ్చియున్నవి. పూర్తి సైజువి వెల 1 డీలక్స్ చీరె రు. 13/90, 2 చీరెలు రు. 26/50, 3 చీరెలు రు. 38/10, 4 చీరెలు రు. 47/50. 2 లేక ఎక్కువ చీరెల ఆర్డరుమీద ఒక జౌ జుముక్కా, లిప్‌స్టిక్ ఉచితము. ఆర్డర్లమీద పోస్టు పార్శెలు ద్వారా పంపబడును. ఇంగ్లీషులో వ్రాయండి.

KASHMIR SALES (WAPV)
Kolhapur Road, Delhi-7.

బయట గీజురు శబ్దం, కీచురాళ్ళ మోత. గాలి విసురు తగ్గలేదు. వర్షం జోరు మాత్రం కొంచెం తగ్గింది.

'రాజమ్మ చాలా అందమైంది' అనుకొన్నాను. వర్షంలో తడిసివచ్చిన రాజమ్మ మళ్ళా నా కళ్ళ కగుపించి నా మనస్సుని తింటూంది. లేచి గదిలో పచార్లు మొదలుపెట్టాను. కిటికీ దగ్గిరికి వెళ్ళి బయటకు చూశాను. చీకటి ముద్దలా ఉంది బయట. కిటికీ తలుపులు మూసేశాను.

గదిలో కొవ్వొత్తి నిలిచి వెలుగుతూంది.

తోచక రాజమ్మ గదివేపు వెళ్ళాను.

రాజమ్మ గొంతు సన్నగా వినిపించింది.

గోడవారగా నిలబడి తొంగి చూశాను. రెండు ఆకారాలు నా కళ్ళకి మసగ్గా అగుపించాయి. ఒకటి, రాజమ్మ తన గదిగుమ్మంలో నించుని ఉంది. రెండో మనిషి రంగనాయకులు. తల వంచుకొని ఆమె కెదురుగా నించునివున్నాడు.

"మంచి పాతమే! నా భర్త రోగిష్ఠి కనక నేను మీతో వచ్చేయ్యాలంటారు. ఇంత వర్షంలో, అడవిలో చిక్కుకున్న మీకు కొన్ని గంటలపాటు ఆశ్రయమిచ్చినందువల్ల కృతజ్ఞతగా మీరు నన్ను జీవితపర్యంతం ఆదరిస్తారు. వెల్. బాగుంది. కానీ, రంగనాయకులుగారూ! నా కోసం, కేవలం నా కోసం సర్వాన్నీ త్యజించి ఆయన మనస్సులోనూ, ఆయన ప్రాణంలోనూ నాకు ఆశ్రయమిచ్చినవారికి నే నెంత వరకు కృతజ్ఞురాలినై ఉండాలో ఆలోచించారా?

నో! మీ మనసు చిన్నది. మీ కిది తోచదు. నా భర్త మీ కీనాళ అసమర్థుడుగానే కనిపించవచ్చు. నాలుగేళ్ళ క్రితం ఆయన్ని చూసి ఉండవలిసింది మీరు. మీ వయస్సే ఆయనది. కానీ, మీ మనస్సు కాదు. ఇవ్వాళ ఆయన మంచంమీదున్నా, నన్ను చూచు కొంటూ బతుకుతున్నాడు. మీ తోటిమనిషి సుఖాన్ని పాడుచేసేందుకు మీ మనస్సెలా ఒప్పింది! మీకు తెలిదేమో. నిమ్మళ్ళి, మీ మొత్తం భార్యల్ని పోషించే స్తోమతు ఆయనకుంది. ప్లీజ్, గో. ఇంక నాకు ఆవేశం వస్తూంది. నేను మనిషిని కాదనే అనుమానం మీకు మొదట్లో వచ్చింది. అది ఇప్పుడు నిజం చెయ్యగల అవకాశాన్నివ్వకండి. ప్లీజ్, గో. . ."

రంగనాయకులు తల వంచుకుని నీరసంగా అన్నాడు:

"నన్ను క్షమించు, రాజమ్మా. సిగ్గుపడుతున్నాను."

"వెధవసిగ్గు. . . సిగ్గుమాట కేమొచ్చెగానీ, భయపడటం నేర్చుకోండి. వెళ్ళిరండి. రేపు ఉదయం కాఫీ పుచ్చుకోడం మరవకండి. గుడ్‌నైట్" అన్నది రాజమ్మ.

* * *

ఉదయం ఎనిమిది గంటలైంది.

ముగ్గురం తయారై హాల్లోకి వచ్చాం. అక్కడో ఆరడుగుల మనిషి రాక్షసుడిలా ఉన్నాడు. కాఫీ, టిఫిన్ ఏర్పాటు చేశాడు.

వర్షం తగ్గింది. సూర్యభగవానుడు కనిపించాడు.

రాజమ్మ కోసం చూశాము. భీమారావు పిలిచాడు కూడాను. కానీ ఆ రాక్షసుడు జవాబు చెప్పాడు.

"అమ్మగారు తోటకి వెళ్ళారు. చూసే అవకాశం లేదని చెప్పమన్నారు."

కాఫీలు ముగించాం.

రాజమ్మ భర్త గదిలోకి వెళ్ళాం. లోతుకుపోయిన కళ్ళతో శూన్యంలోకి చూస్తున్నాడు. ఆ కళ్ళలో ఓ కాంతి ఉంది. భీమారావు మెల్లిగా అతన్ని లేవదీసి కూర్చోబెట్టాడు. అందరం కృతజ్ఞతలు చెప్పుకొన్నాం.

తిరిగి అతన్ని యథాస్థితిలో పడుకోబెట్టాము.

అతని కళ్ళల్లో ఆనందం గమనించాము.

తృప్తిగా నిట్టూర్చాను.

"నిజమే! అతనూ మా వయస్సు మనిషే. పిటీ!"

బయటికి వచ్చి జీపు స్టార్టు చేశాను. స్నేహితులూ జీపెక్కారు. బురదమయమైన ఎర్రమట్టిని తొలుచు కొంటూ మెల్లిగా పరిగెత్తుతూంది జీపు.

ఉన్నట్టుండి భీమారావు ఉత్సాహంగా అరిచాడు.

"ఓ. . . రాజమ్మా!"

నేనూ, రంగనాయకులూ అటుగా చూశాము. రోడ్డు కవతల తోట ఉన్నది. ఆ తోటలో ఒక మట్టి గడ్డమీద రాజమ్మ నించునిఏదో చెట్టువేపు చూస్తూంది. పక్కనే టైగర్‌కూడా ఉన్నది.

భీమారావు పిలుపు విని రాజమ్మ మా జీపువేపు చూసింది. టైగరూ చూసింది.


ఆమె చేతిలో ఉన్న తెల్లటి చేతిగుడ్డని అందంగా గాలిలో విసిరింది.

ముగ్గురం గాలిలో చేతులు ఊపాము. రాజమ్మ ఉన్న చోటు మాకు దూరం కాసాగింది.

రంగనాయకులు కళ్ళు ఒత్తుకోడం గమనించాను.

ఆ తరవాత నా దృష్టి రోడ్డుమీద ఉంచి ఏక్సిలరేటర్ బలంగా తొక్కాను.

జీపు వేగంగా పరిగెత్తసాగింది. ★




చిత్రం— టి. ఎస్. చలం (బొంబాయి-1)